www.suryaa.com cinema@suryaa.com


సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 8 డిసెంబర్ 2023
















# క్యా నామ్ హై
# పేరుతోనే బ్లాక్ బస్టర్

# క్యా నేమ్ హై పేరుతోనే బ్లాక్ బస్టర్

బాహుబలి.. సినిమా పేరును జక్కన్న అనౌన్స్ చేయగానే హోప్స్ పెరిగాయి. ఎందుకంటే బాహుబలి అంటే ఏమిటి.. ఎవరి కథ, కోణమేమిటి అనేది సినీ ప్రేమికుల్లో ఒక ఉత్కంఠను రేకెత్తించాయి. భగవంత్ కేసరి.. ఇది కూడా అంతే. ట్రిపుల్ ఆర్, పుష్ప ఇప్పుడు ట్రెండింగ్ లో ఉన్న మూవీ పేర్లు. గతంలో సంసారం ఒక చదరంగం, అమ్మో ఒకటో తారీఖు, పెళ్లాం చెబితే వినాలి.. ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, ఆవిడా మా ఆవిడే, నిన్నే ప్రేమిస్తా.. ఇలా సినిమాలకు పేరుతోనే సగం టాక్ ఖరారవుతుంది.

ఎంత మంచి కంటెంట్ ఉన్న సినిమా అయినా, భారీ బడ్జెట్ ఖర్చు చేసి తీసిన చిత్రమైనా, దానికి సరైన టైటిల్ పెట్టడం అనేది ఎంతో ముఖ్యం. ఎందుకంటే ఏ మూవీ అయినా ప్రేక్షకుల్లోకి వెళ్ళేది టైటిల్తోనే కాబట్టి. జనాల్లోకి వెళ్లిపోయిన చాలా సినిమాలకు వర్కింగ్ టైటిల్స్ నే శీర్షికలుగా ఫిక్స్ చేశారంటే, టైటిల్ ప్రాధాన్యత ఏంటనేది అర్థం చేసుకోవచ్చు. అందుకే ఫిలిం మేకర్స్ బాగా ఆలోచించి తమ సినిమాలకి సరిపోయే క్యాచీ 'టైటిల్స్' ను పెట్టాలని చూస్తుంటారు. ముందుగానే పలు పేర్లను రిజిస్టర్ చేయించి పెట్టుకుంటుంటారు. కొందరు సెంటిమెంట్ గా అచ్చ తెలుగు పేర్లను టైటిల్స్ గా పెట్టడానికి ఆసక్తి కనబరిస్తే.. మరికొందరు ట్రెండీ ఇంగ్లీష్ టైటిల్స్ ను, తెలుగు -ఇంగ్లీష్ కలబోసిన నేమ్స్ను పెట్టుకుంటున్నారు. దర్శక, నిర్మాతల్లో చాలామంది క్యాచీగా ఉండేలా రెండు మూడు అక్షరాలు ఉండేలా, చిన్న చిన్న టైటిల్స్ పెడుతున్నారు. ఇటీవల కాలంలో చిన్న టైటిల్స్'తో పాన్ ఇండియా హిట్లు సాధించిన సినిమాలు చాలా ఉన్నాయి. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్ కాంబోలో వచ్చిన 'పుష్ప' మూవీ బాలీవుడ్ బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టించింది. ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటించిన ట్రిపుల్ ఆర్మూవీ ప్రపంచ వ్యాప్తంగా భారీ కలెక్షన్స్ రాబట్టి, బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. యశ్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కిన కేజీఎఫ్ కూడా సీక్వెల్ చిత్రం పాన్ ఇండియా వైడ్ ఎంతటి ఘన విజయం సాధించిందో మనం చూసిందే. కన్నడ హీరో రక్షిత్ శెట్టి నటించిన 'చార్లీ'.. ఆయన సోదరుడు రిషబ్ శెట్టి చేసిన 'కాంతారా' చిత్రాలు జాతీయ స్థాయిలో భారీ వసూళ్లను రాబట్టాయి. విశ్వనటుడు కమల్ హాసన్, లోకేశ్ కనగరాజ్ కాంబోలో వచ్చిన 'విక్రమ్' చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రీసెంట్ గా బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్ సైతం 'పఠాన్' సినిమాతో విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. అంతకు ముందు పాకిస్థాన్తో యుద్ధం, ముంబై పేలుళ్ల నేపథ్యంలో వచ్చిన యురి, 26/11 సినిమాలు కూడా విజయాలను సొంతం చేసుకున్నాయి.





## టైగర్.. సలార్.. లియో.. పేర్లతో మిమిక్రీ

1990 నుంచి 2000 వరకు సినిమా పేర్లు కొంత పెద్దగానే కనిపించాయి. పోస్టర్ల నిండుగా పేరుండేది. మొన్నటి వరకు అనుబంధాలు, అనురాగాల నేపథ్యంలో వచ్చిన శతమానం భవతి, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలు కూడా పేరుతోనే కొంత ప్రేక్షకుల్లో దూసుకుపోయాయి. ఇలా కాకుంటా ఇప్పటికే చిన్న టైటిల్స్ తో మరికొన్ని పెద్ద సినిమాలు ప్రేక్షకులని అలరిస్తున్నాయి. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా 'సలార్', 'స్పిరిట్' వంటి సినిమాలు తెరకెక్కుతున్నాయి. సూపర్ స్టార్ రజినీ కాంత్ 'జైలర్', యూత్ స్టార్ అఖిల్ అక్కినేని 'ఏజెంట్', నేచురల్ స్టార్ నాని 'దసరా' సినిమాలు రిలీజ్ అయ్యాయి. బన్నీ 'పుష్ప 2 సెట్ మీదుంది. తలపతి విజయ్ 'లియో', షారుఖ్ ఖాన్ 'జవాన్' , 'డుంకీ' సినిమాలు పేర్లతోనే పాపులర్ అయ్యాయి. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ 'టైగర్' చిత్రం కూడా విడుదలైంది.






## పేరుకు కష్టం

ప్రస్తుతం ఓ సినిమాకు సరిగ్గా సూట్ అయ్యే టైటిల్ పెట్టాలంటే మేకర్స్ కు కష్టమైపోతోంది. దీంతో అలనాటి పాత చిత్రాల పేర్లను మళ్లీ ముందుకు తేవాల్సిన పరిస్థితి నెలకొన్నది. పాత పేర్లతో కొత్తగా వచ్చిన సినిమాలు కూడా బోలెడు ఉన్నాయి. కానీ, ప్రస్తుతం సినిమాల్లో కంటెంట్కు తగిన పేర్లు కొంతమేరకు కనిపించడం లేదనే చెప్పవచ్చు. కొన్ని సినిమాలు అయితే పేర్లతో సంబంధం లేకుండానే ఉంటున్నాయి. ఒకవేళ సినిమా బాగున్నా.. పేరు గుర్తుకు రాని కథలు కూడా చాలానే ఉన్నాయి.

# సీనియర్స్ అంటే అంత చులకన

ఏ రంగంలో అయినా సీనియర్లకు ప్రాధాన్యతనిస్తుంటారు. అనుభవజ్ఞులైన వారు ఉంటేనే బాగుంటుంది అని చెబుతుంటారు. కానీ సినిమా రంగంలో మాత్రం సీనియర్స్ అంటే రిటైర్ మెంట్..వారి వయసుకు తగ్గ పాత్రల్లో చూపించడం.. క్రమ క్రమంగా వారి క్రేజ్‌ను తగ్గించడం..వారి క్రేజ్‌ని అండరెస్టిమేట్ చేయడం అనేది కనిపిస్తుంటుంది. అయితే కొంత మంది సీనియర్ స్టార్ హీరోలు మాత్రం డోన్ట్ అండరెస్ట్ మేట్ సీనియర్స్ అంటున్నారు. మంచి కథ, కథకు తగ్గ దర్శకుడు కుదరాలే కానీ బాక్సాఫీస్ వద్ద లేటు వయసులోనూ వండర్స్ క్రియేట్



చేస్తామని నిరూపిస్తున్నారు. వారిపై అందిస్తున్న స్పెషల్ స్టోరీ మీ కోసం. విక్రమ్ బ్లాక్ బస్టర్‌తో సమాధానం...

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ 'విశ్వరూపం' తరువాత ఆ స్థాయి సక్సెస్‌ని సొంతం చేసుకోవడానికి నాలుగేళ్లు పట్టింది. ఈ సినిమాతో అనేక సవాళ్లని ఎదుర్కొన్న కమల్ డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల బెదిరింపులని కూడా చవి చూడాల్సి వచ్చింది. అన్నింటిని అధిగమించి సినిమాని థియేటర్లలోకి తీసుకొచ్చి బ్లాక్ బస్టర్ సక్సెస్ని సొంతం చేసుకున్నారు. అయితే ఈ సినిమా తరువాత కమల్ వరుస ఫ్లావులని చూశారు. వయసు పెరగడం, సరైన కథలని ఎంచుకోకపోవడంతో ప్రేక్షకులకు, కమల్కు మధ్య గ్యాప్ ఏర్పడింది. దీంతో ఎలాంటి సినిమాతో మళ్లీ ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలి? అని ఎదురు చూస్తున్న వేళ 1986లో ఆయన నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ 'విక్రమ్'కు కొనసాగింపుగా 'విక్రమ్'ని చేశారు. లోకేష్ కనగరాజ్ తన సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచి కల్ట్ సినిమాల్లో సరికొత్త ఒరవడిని సృష్టించి మళ్లీ కమల్ని సక్సెస్ ట్రాక్లోకి తీసుకొచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.400 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేసింది. ఈ సినిమా అందించిన ఉత్సాహంతో 'ఇండియన్ 2', హెచ్ వినోద్ దర్శకత్వంలో కెహెచ్233, మణిరత్నంతో కెహెచ్ 234లని లైన్లో పెట్టారు.

# రివ్యూలపై హైకోర్టు సంచలన కామెంట్స్

సినిమా రివ్యూలపై ప్రస్తుతం భిన్న వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో కేరళ హైకోర్టు వీటిపై ఆసక్తికరైన తీర్పు వెళ్ళడిచింది. కేరళలో ఓ రోమాలింటే అద్యతే ప్రాణాయం చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ముబీన్ రుయాఫ్ రివ్యూలపై హైకోర్టుని ఆశ్రయించారు. మూవీ రిలీజ్ అయిన వారం రోజుల వరకు తన సినిమాకి రివ్యూలు రాయకుండా నియంత్రించాలని పిటీషన్ వేశారు. దీనిపై కేరళ హైకోర్టు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. సినిమా పరువుకు భంగం కలిగించేలా, కించపరిచేలా ఉన్న రివ్యూలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేరళ పోలీసులకి ఆదేశాలు జారీ చేసింది. సినిమా బాగోలేదని చెప్పడం, సినిమా నాకు నచ్చలేదు అని రివ్యూల పేరుతో విమర్శలు చేయడంపై ప్రత్యేక దృాఎష్టి పెట్టాలని సూచిం చింది. సినిమాపై నిర్మాణాత్మక విమర్శలు, అభిప్రాయాలు వ్యక్తం చేయడం తప్పులేదు కాని కావాలని నాశనం చేసే విధంగా ఉండకూడదని పేర్కొం ది.. స్వార్థ ప్రయోజనాలతో సినిమాను నాశనం చేసే విధంగా రివ్యూలు రాస్తే ఇక చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది హైకోర్టు హెచ్చరించింది. ఇప్పుడు ఈ తీర్పు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. కేరళలో చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. అయితే దీనిపై భిన్న వాదనలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి రాబోయే రోజుల్లో కేరళ కోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై ఎలాంటి చర్చ జరుగుతుందనేది చూడాలి. ముబీన్ రుయాఫ్ కి దర్శకుడుగా ఇదే మొదటి సినిమా. లవ్ డ్రామా తో తెరకెక్కుతున్న ఆరోమాలింటే అద్యతే ప్రాణా యామం మూవీకి ఎలాంటి నెగటివ్ రివ్యూలు ఫిల్మ్ క్రిటిక్స్ నుంచి రాకుండా ముందస్తుగా ఇలా కేరళ కోర్టులో తన సినిమాకు రక్షణ కల్పించాలని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కేరళ హైకోర్టు బెంచ్ తాజాగా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రివ్యూలు రాసే వారిపై ఉండే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేసింది.



## రీమేక్‌ల పై వేడెక్కిస్తున్న రవితేజ



మాస్ మహారాజా రవితేజ నటించిన తెలుగు బ్లాక్బస్టర్లు బాలీవుడ్లో రీమేకై అక్కడా విజయం సాధించాయి. హిందీ సినిమా తారలకు కూడా భారీ హిట్లను అందించాయి. కానీ ఇప్పుడు ఈ ట్రెండ్ను ఆపడానికి సమయం ఆసన్నమైంది. ప్రేక్షకులు 'ఒరిజినల్ భాషల్లో' వచ్చిన సినిమాలను ఎలాగైనా ఓటీటీలు యూట్యూబుల్లో చూస్తున్నారు కాబట్టి ఈరోజుల్లో రీమేక్ చేయడం అర్థంపర్థంలేనిదని రవితేజ భావిస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహించిన 'విక్రమార్కుడు' హిందీలో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా "రౌడీ రాథోడ్ పేరుతో రీమేక్ అయింది. మరో రవితేజ బ్లాక్ బస్టర్ 'కిక్' అదే పేరుతో హిందీలో రీమేక్ అయింది. సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ కి ఈ చిత్రం బిగ్ బ్లాక్ బస్టర్. కానీ మహమ్మారి తర్వాత ముఖ్యంగా పాన్-ఇండియా చిత్రాల ట్రెండ్ లో రీమేక్లు చేయడం అనవసరమని రవితేజ అభిప్రాయపడ్డారు. "ఈరోజు రీమేక్లు అనవసరం. దానిలో అర్థం లేదు. ఈరోజు అన్ని భాషల సినిమాలు చూస్తున్నాం. నేడు ప్రతి సినిమా ఐదు భాషల్లో విడుదలవుతోంది. పాత, 70ల నాటి చిత్రాలను మాత్రమే రీమేక్ చేయవచ్చు. ఈ రోజు రోహిత్ శెట్టి - కరణ్ జోహార్ వంటి దర్శకులు ప్రేక్షకులకు నాస్టాల్జిక్ ట్రీట్ ఇస్తారు..." అని అన్నారు. రవితేజ ప్రస్తుతం తన తదుపరి భారీ చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' విడుదల ప్రమోషన్స్ కు సిద్ధమవుతున్నాడు. తెలుగు పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్కి వంశీ రచనతో పాటు దర్శకత్వం వహించారు. అభిషేక్ అగర్వాల్ నిర్మించారు. అక్టోబర్ 20న భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రవితేజ ప్రముఖ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. మంచి యాక్షన్ చిత్రం ఎప్పటికీ బాగా ఆడుతుందని నమ్మకం వ్యక్తం చేసారు. ప్రజలు యాక్షన్ చిత్రాలను ఇష్టపడతారు. ఈ సంవత్సరం ఉదాహరణగా పఠాన్, గదర్ 2, జవాన్, అన్ని పెద్ద యాక్షన్ చిత్రాలను పరిశీలించాలి. భారతదేశంలోని ప్రజలు యాక్షన్ చిత్రాలను ఇష్టపడతారు. నేను తప్పు చేయకపోతే 88 శాతం యాక్షన్ చిత్రాలను ఇష్టపడతాను. యాక్షన్ చిత్రాలకు ప్రేక్షకులు ఉంటారు" అని అన్నాడు.

సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం 8 డిసెంబర్ 2023

(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# టాప్ 5 లెక్కలు మారాయ్..

టైటిల్ విన్నర్ ఎవరు.. బిగ్ బాస్ సీజన్ 7 మరో రెండు వారాలు మాత్రమే ఉంది. లాస్ట్ వీక్ జరిగిన ఫినాలే పాస్ టాస్క్ లో అనూహ్యంగా అర్జున్ అది దక్కించుకున్నాడు. చివరి వరకు అమర్ దీప్ టాప్ లో ఉండగా అర్జున్, అమర్ మధ్య జరిగిన చివరి టాస్క్ లో అర్జున్ గెలిచి ఫినాలే పాస్ కైవసం చేసుకున్నాడు. వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన అర్జున్ ఫినాలే పాస్ గెలవడంతో టాప్ 5 లెక్కలు కూడా మారాయి. అర్జున్, ప్రియాంక, యావర్ వీరిద్దరిలో ఒకరికి మాత్రమే టాప్ 5 లో స్థానం ఉంటుందని అనుకున్నారు. అర్జున్ ఫినాలే పాస్ గెలిచే సరికి యావర్, ప్రియాంకల మధ్య ఫైట్ జరుగుతుంది. బయట ఆడియన్స్ లో ఉన్న క్రేజ్ ని.. వారు వేస్తున్న ఓటింగ్ ని బట్టి చూస్తే టాప్ 3 లో కచ్చితంగా శివాజి, పల్లవి ప్రశాంత్, అమర్ దీప్ లు ఉంటారని తెలుస్తుంది. ఇక ఫినాలే పాస్ గెలిచి అర్జున్ మొదటి టాప్ 5 కంటెస్టెంట్ గా నిలిచాడు. సో టాప్ 4 దాదాపు కన్ఫర్మ్ అయినట్టే. ఇక టాప్ 5లో యావర్, ప్రియాంక ఈ ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ ఉంటుంది. టాప్ 5 లో యావర్, ప్రియాంకా ఈ ఇద్దరికి అర్హత ఉందని చెప్పొచ్చు. ఇదిలా ఉంటే ఈ వారం గౌతం కృష్ణ ఎలిమినేట్ అవుతుండగా ఈ సీజన్ విజేతగా ఎవరి నిలుస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మొన్నటి దాకా శివాజి టాప్ ప్లేస్ లో ఉండగా గత వారం గ్రాఫ్ తగ్గింది. అమర్ దీప్ కూడా ఒక్కోసారి టైటిల్ విజేతగా నిలుస్తాడన్న సమీకరణాలు వచ్చాయి. కానీ ఇప్పుడు కేవలం కామన్ మ్యాన్, రైతు బిడ్డ పల్లవి ప్రశాంత్ కే టైటిల్ విజేతగా నిలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలుస్తుంది. టైటిల్ రేసులో పల్లవి ప్రశాంత్ వర్సెస్ శివాజి వీరిద్దరి మధ్య ఉంటుందని టాక్. ఈ సీజన్ కామన్ మ్యాన్ గా వచ్చి క్రేజ్ తెచ్చుకున్న పల్లవి ప్రశాంత్ గెలిస్తే మాత్రం రికార్డ్ అని చెప్పొచ్చు. మరో రెండు వారాలు ఉన్నాయి కాబట్టి ఈ మధ్యలో ఏదైనా జరగొచ్చు. అయితే ప్రస్తుతానికి మాత్రం టాప్ 3 ప్లేస్ లో పల్లవి ప్రశాంత్, శివాజి, అమర్ దీప్ లు ఉన్నారు. బిగ్ బాస్ సీజన్ 7 హోస్టింగ్ విషయంలో కూడా నాగార్జున అదుర్స్ అనిపిస్తున్నారు. ఇంతకుముందు సీజన్ల కన్నా ఈ సీజన్ నాగార్జున తన హోస్టింగ్ అదరగొట్టేస్తున్నారు.



# శోభాని కాపాడేందుకు అంతా తార్‌మార్

ఈ ఉల్టా పుల్టా సీజన్ చూసే ప్రతి ఒక్కరికీ ఒక డౌట్ అయితే ఉంది. అదేంటంటే బిగ్బాస్కి శోభా శెట్టి ఏమైనా చుట్టమవుతుందా? అని. ఎందుకంటే ఓటింగ్ ప్రకారం చూస్తే శోభా ఎప్పుడో ఎలిమినేట్ అయిపోవాలి. కానీ వారం వారం శోభాను కాపాడేందుకు కత్తి లాంటి కంటెస్టెంట్లను ఇంటికి పంపించేశాడు బిగ్బాస్. ఇది ఆడియన్స్కి తెలిసిపోవడంతో మొన్నా మధ్య ఏకంగా శోభాను నామినేషన్స్లో కూడా లేకుండా ప్లాన్ చేశాడు. కనీసం 13వ వారంలోనైనా శోభా ఎలిమినేట్ అవుతుందని ఆశించిన ఆడియన్స్కి మళ్లోసారి నిరాశ తప్పడం లేదు. ఎందుకంటే ఈసారి శోభాని కాపాడేందుకు ఏకంగా రూల్స్యే మార్చేశారు. అసలు ఈరోజు ఎపిసోడ్లో నాగ్ ఏం చెప్పారంటే?




## ఎవిక్షన్ పాస్కి టార్గెట్

ఈ వారం కూడా ఓటింగ్ ప్రకారం లీస్ట్లో ఉన్నది శోభా శెట్టే. కానీ తనని కాపాడేందుకు నాగార్జున ఓ కీ డెసిషన్ తీసుకున్నారు. ఈరోజు ఎపిసోడ్లో ప్రశాంత్ ఆట గురించి చెబుతూ సడెన్గా ఎవిక్షన్ పాస్ టాపిక్ రెయిజ్ చేశారు నాగ్. ప్రశాంత్ నీ దగ్గర ఎవిక్షన్ పాస్ ఉంది కదా దాని గురించి ఒక విషయం చెప్పాలి. 'టికెట్ టూ ఫినాలే' అర్జున్ గెలవడం మూలానా ఆ ఎవిక్షన్ పాస్ ఈ వారమే నువ్వు వాడేయాలి.. గుర్తు పెట్టుకో 14వ వారం వాడటానికి లేదు.. అంటూ నాగార్జున బాంబ్ పేల్చారు. అయితే ఎందుకు వాడకూడదనే విషయం మాత్రం చెప్పలేదు. దీని గురించి తర్వాత మాట్లాడదాం క్లియర్గా అని దాటేశారు. దీంతో ప్రశాంత్ అయోమయంగా దిక్కులు చూశాడు. నిజానికి 14వ వారం ఎవిక్షన్ పాస్ ఉపయోగించడానికి వీల్లేదంటే ఆ విషయం గత వారమే ప్రశాంత్కి చెప్పొచ్చు కదా.. కానీ అప్పుడు చెప్పలేదు. మరి ఇప్పుడు చెప్పడం వెనుక రీజన్ ఏంటో అందరికీ తెలిసిందే. అదే శోభా శెట్టిని సేవ్ చేయడానికి అన్నమాట.

చేశారు నాగ్. ప్రశాంత్ నీ దగ్గర ఎవిక్షన్ పాస్ ఉంది కదా దాని గురించి ఒక విషయం చెప్పాలి. 'టికెట్ టూ ఫినాలే' అర్జున్ గెలవడం మూలానా ఆ ఎవిక్షన్ పాస్ ఈ వారమే నువ్వు వాడేయాలి.. గుర్తు పెట్టుకో 14వ వారం వాడటానికి లేదు.. అంటూ నాగార్జున బాంబ్ పేల్చారు. అయితే ఎందుకు వాడకూడదనే విషయం మాత్రం చెప్పలేదు. దీని గురించి తర్వాత మాట్లాడదాం క్లియర్గా అని దాటేశారు.

దీంతో ప్రశాంత్ అయోమయంగా దిక్కులు చూశాడు. నిజానికి 14వ వారం ఎవిక్షన్ పాస్ ఉపయోగించడానికి వీల్లేదంటే ఆ విషయం గత వారమే ప్రశాంత్కి చెప్పొచ్చు కదా.. కానీ అప్పుడు చెప్పలేదు. మరి ఇప్పుడు చెప్పడం వెనుక రీజన్ ఏంటో అందరికీ తెలిసిందే. అదే శోభా శెట్టిని సేవ్ చేయడానికి అన్నమాట.

## ఇలా సేవ్ చేస్తారన్నమాట

ఇంకో విషయం కూడా నాగార్జున క్లియర్ చేశారు. అర్జున్ ఫినాలేకి వెళ్లాడు కాబట్టి ఇక నామినేషన్లో ఉండదని క్లారిటీ ఇచ్చేశారు నాగ్. దీంతో మిగిలిన ఆరుగురిలో ఎవరు ఉంటారు ఎవరు వెళ్తున్నారో రేపు చూద్దాం అంటూ బైబై చెప్పేశారు నాగార్జున. అయితే ఆ ఆరుగురిలో ఎలాగూ టాప్ ఓటింగ్లో ఉన్న ప్రశాంత్ , శివాజీ సేఫ్గానే ఉంటారు. ఇక ఆ తర్వాతి స్థానాల్లో ప్రియాంక, యావర్ ఉన్నారు. ఇక అప్పుడు మిగిలింది శోభా శెట్టి, గౌతమ్ మాత్రమే. దీంతో వీళ్లిద్దరిలో ఒకరి కోసం ప్రశాంత్ ఎవిక్షన్ పాస్ యూజ్ చేయాల్సిందే. ఇలాంటి సందర్భం వస్తే గౌతమ్ కోసం రైతుబిడ్డ ఎవిక్షన్ యూజ్ చేయడం అసాధ్యమనే చెప్పాలి. ఎందుకంటే గౌతమ్కి తన గురువు శివాజీకి అస్సలు పడదు. ఇంకో విషయం ఏంటంటే ఈ వారం ప్రశాంత్ని నామినేట్ చేసింది కూడా గౌతమ్యే. పైగా ప్రశాంత్కి డాక్టర్ బాబుతో అంత గొప్ప రిలేషన్ కూడా ఏమీ లేదు. కనుక ఈ వారమే ఎవిక్షన్ పాస్ ఉపయోగించాలి కాబట్టి ఖచ్చితంగా శోభా-గౌతమ్ వస్తే ప్రశాంత్ శోభానే కాపాడతాడు. అందుకే నాగార్జున ఈ ఫిట్టింగ్ పెట్టారన్నమాట.

పోనీ ఇలా కాకుండా శోభాని ఇంకా తెలివిగా కాపాడాలని అనుకుంటే సన్డే ఎపిసోడ్ మొదట్లోనే శోభాని సేఫ్ చేసేసి యావర్-గౌతమ్లను డేంజర్లో పెట్టే అవకాశం ఉంది. అప్పుడు ఖచ్చితంగా యవర్ కోసం ప్రశాంత్ తన ఎవిక్షన్ పాస్ ఉపయోగిస్తాడు. ఆటోమేటిక్గా గౌతమ్ ఎలిమినేట్ అవుతాడు. ఇలా ఈ వారం ఖచ్చితంగా శోభా మళ్లీ సేఫ్ అవుతుందన్నమాట.

# టాప్ స్లాట్ లో దూత..

## ఫిల్మ్‌ఫేర్ ఓటీటీ అవార్డులు

టాప్ స్లాట్ లో దూత.. నాగ చైతన్య ఎంట్రీ అదుర్స్.. అక్కినేని నాగ చైతన్య కెరీర్ లో ఫస్ట్ టైం వెబ్ సీరీస్ చేశారు. ఈమధ్య స్టార్ హీరోలు కూడా ఓటీటీ బాట పడుతున్నారు. వారి దారిలోనే నాగ చైతన్య మొదటి వెబ్ సీరీస్ చేశారు. తనతో రెండు సినిమాలు చేసిన విక్రమ్ కె కుమార్ డైరెక్షన్ లో దూత సీరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు నాగ చైతన్య. శరత్ మరార్ నిర్మించిన ఈ వెబ్ సీరీస్ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ గా వచ్చింది. నవంబర్ 30న రిలీజైన ఈ వెబ్ సీరీస్ ప్రైం వీడియో ఫాలోవర్స్ ని అలరిస్తుంది. టైటిల్ విన్నర్ ఎవరు.. విక్రమ్ కె కుమార్ 13బి తర్వాత మరో సూపర్ న్యాచురల్ కథతో వచ్చారు. సీరీస్ లో నాగ చైతన్య జర్నలిస్ట్ పాత్రలో నటించారు.






సాగర్ వర్మ పాత్రలో నాగ చైతన్య తన బెస్ట్ అందించారు. మొత్తం ఎనిమిది ఎపిసోడ్స్ తో వచ్చిన ఈ వెబ్ సీరీస్ ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. దూతకు వస్తున్న రెస్పాన్స్ చూసి అక్కినేని ఫ్యాన్స్ ఖుషిగా ఉన్నారు. ఈ సీరీస్ తో నాగ చైతన్యకు పర్ఫెక్ట్ ఓటీటీ లాంచ్ జరిగిందని భావిస్తున్నారు. దూత సీరీస్ మొదలు పెట్టిన విధానం బాగుంది.. మొదటి 3 ఎపిసోడ్స్ సీరీస్ పై ఆసక్తి పెంచాయి. అయితే తర్వాత 3 ఎపిసోడ్స్ కాస్త స్లో నరేషన్ తో సాగించినట్టు అనిపిస్తుంది. చివరి రెండు ఎపిసోడ్స్ పర్వాలేదు అనిపిస్తుంది. అంతేకాదు రెండో సీజన్ కు క్లూ కూడా ఇచ్చాడు విక్రమ్ కె కుమార్. దూత సీరీస్ లో కెమెరా వర్క్ ఇంప్రెస్ చేస్తుంది. మ్యూజిక్ కొన్ని పోర్షన్స్ లో మెప్పిస్తుంది. నటీనటుల పర్ఫార్మెన్స్ కూడా సీరీస్ హిట్ కు కారణమైంది. నాగ చైతన్య మాత్రం తన కెరీర్ లో మరో మంచి పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. థ్రిల్లర్ జోనర్ సినిమాలు, సీరీస్ లు ఇష్టపడే వారికి ఈ సీరీస్ అలరిస్తుంది. నాగ చైతన్యతో పాటుగా ఈ సీరీస్ లో ప్రియా భవాని శంకర్, పార్వతి, ప్రాచి దేశాయ్, పసుపతి లీడ్ రోల్స్ లో నటించారు. ప్రైం లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సీరీస్ కు మంచి ప్రేక్షకాదరణ దక్కుతున్నట్టు తెలుస్తుంది. ఈ సీరీస్ ఇప్పటికే ప్రైమ్ వీడియోస్ లో టాప్ స్లాట్ లో రన్ అవుతుంది.. నాగ చైతన్య కెరీర్ కు దూత కచ్చితంగా హెల్ప్ అవుతుందని చెప్పొచ్చు.

# సప్తసాగరాలు నెలలోపే ఓటీటీ రిలీజ్

కన్నడ స్టార్ రక్షిత్ శెట్టి హేమంత్ ఎం రావు కాంబినేషన్ లో వచ్చిన సినిమా సప్త సాగరాలు దాటి. ఈ సినిమా మొదటి పార్ట్ అదే సైడ్ సెప్టెంబర్ 1న రిలీజ్ చేయగా రెండు వారాల తర్వాత తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేశారు. తెలుగులో సైడ్ కి రెస్పాన్స్ పర్వాలేదు అన్నట్టుగా రాగా సైడ్ ని నవంబర్ 17న కన్నడ వెర్షన్ తో పాటుగా తెలుగులో కూడా రిలీజ్ చేశారు. సైడ్ కన్నా సైడ్ లో ఎక్కువ కథ ఉన్నా ఆడియన్స్ ఎందుకో సైడ్ ని లైట్ తీసుకున్నారు. రక్షిత్ శెట్టి అండ్ టీం ఎంత ప్రమోట్ చేసినా సప్త సాగరాలు దాటి సైడ్ ని ఆడియన్స్ పట్టించుకోలేదు.

థియేట్రికల్ రిలీజ్ ఆశించిన స్థాయిలో ఆడకపోతే ఆ సినిమాను త్వరగానే ఓటీటీలోకి తెచ్చేస్తున్నారు. డిజిటల్ రైట్స్ భారీగా కొనేసిన ఓటీటీ సంస్థలు థియేట్రికల్ రన్ పూర్తి కాకముందే సినిమాను డిజిటల్ రిలీజ్ చేస్తాయి. ఇక వెండితెర మీద పెద్దగా ఆడని సినిమాలకు ఇంకాస్త ముందుగా ఓటీటీ రిలీజ్ చేస్తారు. ఈ క్రమంలో సప్త సాగరాలు దాటి సైడ్ బి సినిమాను కూడా నెల లోపే ఓటీటీలోకి తెస్తున్నారు.

డిసెంబర్ 15న అమేజాన్ ప్రైమ్ వీడియోలో సప్త సాగరాలు దాటి సైడ్ ఓటీటీ రిలీజ్ అవుతుంది. కన్నడ, తెలుగుతో పాటు అన్ని భాషల్లో ఇది అందుబాటులో ఉంటుంది. రక్షిత్ శెట్టి రుక్మిణి వసంత్, చైత్ర ప్రధాన పాత్రలుగా నటించిన ఈ సినిమా సైడ్ ఏ ఆకట్టుకున్న రేంజ్ లో సైడ్ అలరించలేకపోయింది.

సప్త సాగరాలు దాటి సైడ్ ప్రైమ్ వీడియోలో కూడా మంచి వ్యూయర్షిప్ సాధించింది. ఎలాగు ఓటీటీ లో రిలీజ్ అవుతుంది అనుకుని సినిమాను థియేట్రికల్ వెర్షన్ స్కిప్ చేసిన వారు ఉండొచ్చు. మరి సైడ్ ఓటీటీ ఆడియన్స్ ని అయినా మెప్పించేలా చేస్తుందా లేదా అన్నది చూడాలి. ఒక కమర్షియల్ సినిమాను రెండు భాగాలుగా తీయడం చూశాం కానీ లవ్ స్టోరీని ఇలా రెండు భాగాలుగా చెప్పాలని ప్రయత్నించడం మంచి విషయం. కన్నడలో సైడ్ కూడా వర్క్ అవుట్ అయినా మన దగ్గర మాత్రం కేవలం విమర్శకుల ప్రశంసలు అందుకుంది కానీ కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు.



# మళ్లీ ప్రాణం పోసుకోవడమే కాదు.. రిపీటెడ్‌గా వచ్చినా రికార్డులు కొడతాయి




వచ్చిన సినిమా కథలు తీసుకొని.. రాబోయే సినిమాలకు కథలు రాస్తుంటాను ఈ డైలాగ్ శుభాకాంక్షలు చిత్రంలోది. కామెడీగా అన్నా.. సినీ ఇండస్ట్రీలో అది రెగ్యులర్ ఫార్ములానే! కానీ, గతంలో వచ్చిన సినిమాలు అచ్చంగా అలాగే మళ్లీ ప్రాణం పోసుకోవడమే కొత్త వింత! వీటిలో కొన్ని అప్పట్లో రీమేక్ అయినవీ ఉన్నాయి. కాలానుగుణంగా కథనాలు మార్చుకున్నవీ ఉన్నాయి. ఏదైతేనేం ఆ పాత మధురాలు నూతనత్వాన్ని సంతరించుకొని ప్రేక్షకులను అలరించాయి. తాజాగా చిరంజీవి నటిస్తున్న బోళా శంకర్ కూడా రీమేక్ మూవీకి ఎక్కువ, రిపీట్ సినిమాకు తక్కువ అనిపించుకుంటున్నది. 2015లో వచ్చిన తమిళ సినిమా వేదాళం ఈ చిత్రానికి మాతృక. అయితే ఓటీటీలో, యూ ట్యూబ్ ద్వారా వేదాళం మనకూ దగ్గరైంది. ఆ కారణంగా బోళా శంకర్ వన్స్‌మోర్ అంటూ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నది. ఇంతకుముందు తెలుగు తెరపై ఇలా రిపీటెడ్‌గా వచ్చి రికార్డులు సృష్టించిన చిత్రాల సంగతులు ఇవి..

## దేవదాసు మళ్లీ వుట్టాడు


తొలితరం దర్శక దిగ్గజం వేదాంతం రాఘవయ్య దత్త పుత్రుడు దేవదాసు. బెంగాలీ రచయిత శరత్చంద్ర నవల దేవదాసు ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. అప్పటికే బెంగాలీ, హిందీ భాషల్లో పలుమార్లు విడుదలైంది. అయితే మూలకథలో పెద్దగా మార్పులు లేకుండా అచ్చంగా తెలుగు నేటివిటీతో అక్కినేని నాగేశ్వరరావు హీరోగా 1953లో విడుదలైన దేవదాసు ఓ సంచలనం. ఎస్వీఆర్, సీఎస్సార్, సావిత్రి వంటి హేమాహేమీలు మన దేవదాసును వెండితెర వజ్రపు తునకగా మలిచారు. సీఆర్ సుబ్బరామన్ సంగీతంలో ఓలలాడిన సముద్రాల సీనియర్ సాహిత్యం నేటికీ ప్రేక్షకుల హృదయాల్లో ఉప్పొంగుతూనే



ఉంది. ఈ చిత్రం విడుదలైన 21 ఏండ్లకు 1974లో కృష్ణ హీరోగా దేవదాసు మరోసారి తెలుగువారిని పలకరించాడు. విజయ నిర్మల దర్శకత్వం వహించిన ఈ సినిమా పాత దేవదాసు అభిమా నులకు రుచించలేదు. ఫ్లాప్టాక్ తెచ్చు కున్న కొత్త దేవదాసు కృష్ణ కెరీర్లో ప్రయోగాత్మక చిత్రంగా మిగిలిపోయింది.

## నర్తనశాలలో విరాటపర్వం

టాలీవుడ్ చరిత్రలో చిత్రరాజాలుగా పేర్కొనే వాటిలో ఒకటి 1963లో వచ్చిన నర్తనశాల. కమలాకర కామే శ్వరరావు దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు! బృహన్నలగా ఎన్టీఆర్, కీచకుడిగా ఎస్వీఆర్, ఉత్తర కుమా రుడిగా రేలంగి నటన నర్తనశాలను ఆపాత మధురంగా నిలిపింది. అంతేకాదు ఎస్వీఆర్ జకార్తా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ నటుడి పురస్కారాన్ని కూడా అందుకున్నారు. సలలిత రాగ సుధారస సారం.., జననీ శివకామిని.., ఎవరి కోసం ఈ మందహాసం.., నరవరా ఓ కురువరా.., సఖియా వివరించవే.., దరికి రాబోకు రాబోకు రాజా.. తదితర గీతాలు ఎవర్‌గ్రీన్ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాయి. ఈ చిత్రం విడుదలైన పదహారేండ్లకు ఇదే కథతో శ్రీమద్విరాటపర్వం నిర్మించాడు ఎన్టీఆర్. దర్శకత్వ బాధ్యతలతో పాటు కృష్ణుడు, కీచకుడు, దుర్యోధనుడు, అర్జునుడు, బృహన్నలగా ఐదు పాత్రలు పోషించి ఎన్టీఆర్ రికార్డు సృష్టించాడు. సినిమా జయాపజయాల సంగతి అటుంచితే ఎన్టీఆర్ టేకింగ్‌కు మంచి మార్కులు పడ్డాయి.




## పక్కింటి అమ్మాయిలు ఇద్దరు

ఒకే టైటిల్, ఒకే కథతో తెలుగువారిని పలకరించిన చిత్రం పక్కింటి అమ్మాయి. 1953లో సి.పుల్లయ్య దర్శకత్వంలో రేలంగి, అంజలీదేవి, నేపథ్య గాయకుడు ఏఎమ్ రాజా ప్రధాన తారాగణంగా ఈ సినిమా విడుదలైంది. 1952లో రిలీజైన బెంగాలీ చిత్రం పెషర్ బరీ దీనికి మాతృాఎక. రేలంగి పక్కింటి అమ్మాయి అప్పట్లో పెద్దగా ఆదరణకు నోచుకోలేదు. మళ్లీ 1981లో కె.వాసు దర్శకత్వంలో జయసుధ పక్కింటి అమ్మాయిగా మరోసారి పలకరించింది. ఆమెకు జోడీగా చంద్రమోహన్ నటించాడు. నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్ర



హ్మణ్యం, సంగీత దర్శకుడు చక్రవర్తి కీలక పాత్రలు పోషించారు. సంగీత పరంగానూ ఈ సినిమా మంచి విజయాన్ని సాధించింది.పక్కింటి అమ్మాయి.. పరువాల పాపాయి.., చిలకా పలుకవే.. ఆ కిటికీ తెరువవే.. వంటి పాటలను ఆల్ ఇండియా రేడియోలో ఇప్పటికీ శ్రోతలు కోరుతుంటారు. 1968లో సునీల్దత్, సైరా బాను, కిషోర్ కుమార్, మెహమూద్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన పడోసన్ కథ కూడా ఇదే!

## తెలుగు డాన్స్

అమితాబ్‌ను బాలీవుడ్ బిగ్ బీగా నిలబెట్టిన సినిమాల్లో ఒకటి డాన్. 1978లో విడుదలైన ఈ సినిమా ఓ సంచలనం. దీనికి రీమేక్గా 1979లో తెలుగులో యుగంధర్ చిత్రం విడుదలైంది. కలెక్షన్ల వర్షం కురిపించింది. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంతో ప్రేక్షకులను మెప్పించాడు. తర్వాత 30 ఏండ్లకు 2009లో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన బిల్లా హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఇదే సమయంలో బాలీవుడ్ పాత డాన్ సినిమా కథతో షారుఖ్ ఖాన్ హీరోగా డాన్, దీనికి సీక్వెల్‌గా డాన్-2 ప్రేక్షకులను మెప్పించాయి.

## రెండు వుష్కరాల తరువాత..

దర్శకుడు కె.వాసు, హీరో చంద్రమోహన్ కాంబోలో 1980లో వచ్చిన మంచి




చిత్రం గోపాలరావు గారి అమ్మాయి. రావు గోపాలరావు, నాగభూషణం, జయసుధ, షావుకారు జానకి కీలక పాత్రలు పోషించారు. పాటలు కూడా పసందుగా ఉండటంతో సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. రెండు వుష్కరాల తర్వాత దాదావు ఇదే కథతో 2004లో అదే కె.వాసు దర్శకత్వంలో ఇంట్లో శ్రీమతి వీధిలో కుమారి చిత్రం విడుదలైంది. శ్రీకాంత్, ప్రభుదేవ, ఆర్తి చాబ్రియా, ప్రకాశ్రాజ్ ప్రధాన తారాగణంగా వచ్చిన ఈ చిత్రం ఓ మోస్తరు వసూళ్లు సాధించింది.

# నేషనల్ క్రష్‌లో ఈ కోణం

యానిమల్ పాన్ ఇండియా విజయంతో రష్మిక మందన్న ఆనందంలో మునిగి తేలుతోంది. రణబీర్ కపూర్, బాబీ డియోల్, అనిల్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం యానిమల్‌కి దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభించడంతో నేషనల్ క్రష్ రష్మిక మందన్న చాలా ఆనందంగా ఉంది. తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఇన్‌స్టా గ్రామ్‌ని ఆశ్రయించింది. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో రూపొందించిన యానిమల్ బాక్సాఫీస్ వద్ద ఓపెనింగుల్లో రూ.100 కోట్ల మార్కును దాటింది. ముఖ్యంగా రణబీర్ నటనపై ప్రశంసలతో పాటు, ఈ చిత్రంలో రష్మిక మందన్న నటనకు గొప్ప గుర్తింపు దక్కింది. తన అద్భుత నటప్రదర్శనకు అభిమానుల నుండి విపరీతమైన ప్రేమను పొందుతోంది. రష్మిక కూడా తన సోషల్ హ్యాండిల్ లో వారి ప్రేమకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపింది. దానితో పాటు ఒక ఫోటోను కూడా షేర్ చేసి, సీక్వెల్ గురించి అభిమానులను ఆటపట్టించింది. ఇంతకు ముందు అలియా భట్ కూడా రష్మిక నటనను ప్రశంసిస్తూ ఇన్‌స్టా పోస్ట్‌ను షేర్ చేసింది. రష్మిక అత్యుత్తమ నటనకు ఫిదా అయిపోయిన ఆలియా నేషనల్ క్రష్ క్లబ్‌లో తాను కూడా చేరానని ప్రకటించింది. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మందన్న ఒక ఫోటోను షేర్ చేస్తూ, "మా యానిమల్ పై మీరు చూపుతున్న ప్రేమకు చాలా కృతజ్ఞతలు.. మేము మీ అందరినీ చాలా సంతోషపరిచామని ఆశిస్తున్నాను.. మీకు తెలియకపోతే దయచేసి మీ దగ్గరలోని థియేటర్లలోకి వెళ్లి చూసి ఆనందించండి!" అని టీజ్ చేసింది. విజయానందంలో ఉన్న రష్మిక మందన్న సోషల్ మీడియాల్లో మరింత స్పీడ్ పెంచింది. వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానులకు టచ్ లో ఉంటోంది. తాజాగా గ్రే షేడెడ్ డ్రెస్‌లో రష్మిక ఎంతో డీసెంట్‌గా కనిపించిన ఒక ఫోటోషూట్‌ని షేర్ చేసింది. ఈ దుస్తుల్లో రష్మిక ఎంతో సాంప్రదాయబద్ధంగా కనిపించింది. గ్రేషేడ్ డ్రెస్ కి తగ్గట్టుగా అదే షేడ్ ఉన్న నేపథ్యం ఎంతో ఘాడమైన ముద్ర వేస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ నేషనల్ క్రష్ అభిమానుల్లో వైరల్ గా మారుతున్నాయి. ఏ లెవెల్లో ఉందంటే.. యానిమల్ వసూళ్లపై ట్రేడ్ రిపోర్ట్: ఇండస్ట్రీ ట్రాకర్ శాన్ సిల్క్ నివేదిక ప్రకారం.. 1వ రోజు యానిమల్ బాక్స్ ఆఫీస్ కలెక్షన్‌లు అద్భుతం. రణబీర్ కెరీర్ బెస్ట్ ఓపెనింగులు సాధ్యమయ్యాయి. యానిమల్ భారతదేశంలోని అన్ని భాషలలో మొదటి రోజున రూ. 61 కోట్లు రాబట్టిందని అంచనా. హిందీలో రూ.50.50 కోట్లు కలెక్ట్ చేయగా, తెలుగులోనూ ఈ సినిమా రూ.10 కోట్లు రాబట్టింది. దీంతో రణబీర్ కపూర్కి యానిమల్ బిగ్గెస్ట్





ఓపెనర్గా నిలిచింది. బ్రహ్మాస్త్ర పార్ట్ వన్: శివ తొలిరోజు రూ. 36 కోట్లు రాబట్టగా, రణబీర్ నటించిన సంజు రూ. 34.75 కోట్లు వసూలు చేసింది. దాదాపు వీటికి డబుల్ వసూళ్లు యానిమల్‌తో సాధ్యమయ్యాయి. సందీప్‌రెడ్డివంగా దర్శకత్వం వహించిన యానిమల్లో ర్ష్మిక మందన్న కథానాయికగా అద్భుతంగా నటించింది. ఈ చిత్రంలో రణబీర్ పెర్ఫామెన్స్ పై సమీక్షకులు ప్రశంశలు కురిపించారు. బాబీ డియోల్, అనిల్ కపూర్, త్రిప్తి దిమ్రీ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# స్వర్గంలో మాగ్నోలియా

నిహారిక కొణిదెల.. పరిచయం అవసరం లేదు. మెగా ప్రిన్సెస్గా అభిమానులు ఆరాధిస్తారు. నటిగా, యాంకర్ గా, నిర్మాతగా .. ఆల్ రౌండర్ పనితనం కనబరిచిన నిహారిక వ్యక్తిగత జీవితంలో కొన్ని ఎపిసోడ్ల గురించి అభిమానులకు స్పష్టంగా తెలుసు. అదంతా అటుంచితే ఇటీవల తన సోదరుడు వరుణ్ తేజ్ పెళ్లిలో ఎంతో ఆనందంగా తేజోవంతంగా కనిపించింది నీహారిక. పెళ్లి వేడుక ఆద్యంతం సందడి చేస్తూ, ఫోటోషూట్లలో ఎంతో వైభవంగా మైమరిపించింది. హీరో 5-డే పెళ్లి ఆ తర్వాత కూడా వరుస ఫోటోషూట్లతో అభిమానుల ముందుకు వస్తోంది. తాజాగా నిహారిక బ్లూ డిజైనర్ ఫ్రాక్ లో తళతళా మెరిసిపోతున్న ఫోటోలను షేర్ చేసింది. ఈ లుక్ లో నిహారిక మునుపటి కంటే స్పెషల్ గా ఉందంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్లూ డ్రెస్ పై రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. ఒక అభిమాని.. "బ్లూ కాదు మేడమ్ .. ఇది చాలా హా" అని అన్నాడు. అంత నీలిరంగు లేదు అని కూడా ఒకరు వ్యాఖ్యానించారు. "వావ్ మీరు స్వర్గం నుండి వచ్చిన మాగ్నోలియా పువ్వులా ఉన్నారు.. బృాఎహస్పతి యురేనస్ మెర్క్యురీ నెప్ట్యూన్.. ప్లూటో తాజే కేర్ హ్యాపీ వీకెండ్" అని ఒక అభిమాని కవిత అల్లాడు. నిహారిక అందచందాలకు ఫిదా అయిపోయిన ఉపేంద్ర యాదవ్ పిళ్లై అనే యువకుడు సోషల్ మీడియాల్లో ఒక అడుగు ముందుకు వేసి నిహారికను ఆరాధిస్తున్న కవితలు షేర్ చేసాడు. ఏది ఏమైనా నిహారికను తిరిగి ఆరాధించేవారు అంతకంతకు పెరుగుతున్నారు. ఒక అభిమాని అయితే నిహారిక తిరిగి నటించాలని ఎంతో ప్రాధేయపడుతూ అడిగాడు. పలువురు అతడిని అనుసరిస్తూ నిహారిక తిరిగి నటనలోకి రావాలని కోరారు. నిహారిక నటనను విరమించలేదు. అడపాదడపా నటిస్తోంది. అయితే తను సీరియస్ గా నటనా కెరీర్ లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. మునుముందు నిహారిక ఏదైనా పెద్ద తెర ప్రయత్నంతో టచ్ లోకి వస్తుందేమో చూడాలి.






# బాషారేంజ్‌లోనా...



బాహుబలి తర్వాత ప్రభాస్ చేసే ప్రతి సినిమా కూడా వందల కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న విషయం తెల్సిందే. ప్రతి సినిమా కూడా భారీ పాన్ ఇండియా మూవీగా విడుదల అవుతుంది. సాహో, రాధే శ్యామ్ మరియు ఆదిపురుష్ సినిమాలు ఏ రేంజ్‌లో విడుదల అయ్యాయో తెల్సిందే. అదే స్థాయిలో సలార్ మరియు ప్రాజెక్ట్ కే 'కల్కి' సినిమా కూడా విడుదల అవ్వబోతున్నాయి. ఇంత భారీ బడ్జెట్ మరియు యాక్షన్ సన్నివేశాల సినిమాల మధ్య మారుతి దర్శకత్వంలో ప్రభాస్ ఒక సినిమా చేస్తున్నాడు. ప్రభాస్ తో మారుతి సినిమా ఏంటో అంటూ చాలా మంది మొదట పెదవి విరిచారు. ప్రభాస్ ఫ్యాన్స్ ఏకంగా మారుతి దర్శకత్వంలో సినిమా వద్దు అంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ చేసిన విషయం కూడా తెల్సిందే. ఎవరు వద్దన్నా కాదన్నా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో సినిమా మొదలు అయ్యి సగం వరకు షూటింగ్ పూర్తి అయింది. దేశముదురు బ్యూటీ ఇప్పటి వరకు ఈ సినిమా గురించి ఎలాంటి విషయాలను దర్శకుడు కానీ మేకర్స్ కానీ ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు. అసలు సినిమా అనౌన్స్మెంట్ కూడా ఇప్పటి వరకు చేయలేదు. అయినా కూడా సినిమా గురించి వారం వారం ఏదో ఒక పుకారు వచ్చి అంచనాలు భారీగా పెంచుతూ ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలో ఉండే ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రభాస్ లుక్ ఫ్లాష్ బ్యాక్‌లో వైల్డ్‌గా ఉండబోతుందని.. అంతే కాకుండా సినిమా మొత్తం కూడా కామెడీ జోనర్‌లో సాగగా ఆ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ మాత్రమే వైల్డ్ యాక్షన్ సన్నివేశాలతో ఉంటుందని తెలుస్తోంది. ఆ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో కనిపించే ప్రభాస్‌ను చూసి ఫ్యాన్స్ షాక్ అవుతారని కూడా అంటున్నారు. మొత్తానికి సినిమాను ఎప్పుడు పూర్తి చేసి మారుతి విడుదల చేస్తాడో కానీ ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు సాధారణ ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఫస్ట్ నాట్ ఓకే సెకండ్ ఓకే




వరుస మహారాజా రవితేజ వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీదున్నాడు. ఫలితాల తో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. మొన్న దసరా సందర్భంగా టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రవితేజ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా థియేటర్ లో ఉండగానే గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రవితేజ కొత్త సినిమాను ప్రకటించారు. రవితేజ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఇప్పటి వరకు డాన్ శ్రీను, బలుపు మరియు క్రాక్ సినిమాలు వచ్చాయి. మూడు సినిమాలకు మూడు కూడా భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. వీరి కాంబోలో హ్యాట్రిక్ నమోదు అవ్వడం తో ఇప్పుడు మైత్రి మూవీ మేకర్స్ వారు డబుల్ హ్యాట్రిక్ మూవీకి ముందుకు వచ్చారు. ఆ నటి తట్టుకోగలదా? మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో రవితేజ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా గురించి అధికారికంగా ప్రకటన వచ్చింది. చాలా విభిన్నంగా ఫోటోలను విడుదల చేసి మరీ సినిమా ను అనౌన్స్ చేయడం జరిగింది. ఈ సినిమాలో తమిళ దర్శకుడు కమ్ నటుడు సెల్వ రాఘవన్ నటించబోతున్నాడు. ఇక ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించబోతున్నారు అంటూ మొదటి నుంచి వార్తలు వస్తున్నాయి. పలు పేర్లు కూడా వినిపించాయి. తాజాగా మరో కొత్త పేరు విశ్వసనీయ వర్గాల ద్వారా వినిపిస్తుంది. రాశి ఖన్నా ను మైత్రి మూవీ మేకర్స్ వారు సంప్రదించడం తో పాటు అడ్వాన్స్ కూడా ఇచ్చారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. రవితేజ తో రాశి ఖన్నా గతంలో నటించిన విషయం తెల్సిందే. అయితే ఈ సినిమాలో మెయిన్ లీడ్ హీరోయిన్ కాకుండా సెకండ్ హీరోయిన్ గా రాశి ఖన్నా ను నటింపజేస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమాను విడుదల చేసే ప్రయత్నాలు చేస్తున్నారు కనుక బాలీవుడ్ ముద్దుగుమ్మను మెయిన్ హీరోయిన్ గా నటింపజేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. మొదట సెకండ్ హీరోయిన్ ను ఫిక్స్ చేసిన మేకర్స్ ఫస్ట్ హీరోయిన్ ని ఎప్పుడు కన్ఫర్మ్ చేస్తారో చూడాలి.

# జైలర్ కోసం చర్చలు జరుగుతున్నాయా...?



తమిళ్ సూపర్ స్టార్ రజినీకాంత్ సాలిడ్ కమర్షియల్ సక్సెస్ ను దక్కించుకుని పుష్కర కాలం కు పైగా అయింది. ఇక రజినీకాంత్ పనైపోయిందని అంతా భావిస్తున్న తరుణం లో జైలర్ సినిమాతో రజినీకాంత్ కు నెల్సన్ దిలీప్ భారీ విజయాన్ని కట్టబెట్టాడు. దాదాపుగా 400 కోట్ల రూపాయల వసూళ్లు నమోదు చేసిన జైలర్ సినిమా తో రజినీకాంత్ పూర్వ వైభవంను సంతరించుకున్నాడు. రజినీకాంత్ మరో పదేళ్ల పాటు హీరోగా సినిమాలు చేసే విధంగా జైలర్ సినిమా బూస్ట్ ఇచ్చింది అనడంలో సందేహం లేదు. ఇక జైలర్ సినిమాను రూపొందించిన దర్శకుడు నెల్సన్ దిలీప్ కూడా భారీ క్రేజ్ ను దక్కించుకున్నాడు. ఆయన తో సినిమాలు చేసేందుకు ప్రముఖ హీరోలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. మంచి కథతో వస్తే సినిమా చేద్దామని చాలా మంది నెల్సన్ కి మెసేజ్ చేశారట. తెలుగు సినిమా ఇండస్ట్రీకి చెందిన హీరోలు కూడా నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నెల్సన్ దిలీప్ తన తదుపరి సినిమాను ధనుష్ తో చేసే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ధనుష్ కి నెల్సన్ ఒక కథను చెప్పాడు.. దానికి ధనుష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. జైలర్ సినిమా తరహాలో ఒక క్రైమ్ థ్రిల్లర్ మూవీని ధనుష్ తో నెల్సన్ దిలీప్ రూపొందించేందుకు సిద్ధం అవుతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ధనుష్ ప్రస్తుతం చేస్తున్న కెప్టెన్ మిల్లర్ సినిమా పూర్తి అయిన తర్వాత నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో ధనుష్ మూవీ ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. ధనుష్ ప్రస్తుతం చాలా సినిమాలు చేస్తున్నాడు. అందులో తెలుగు లో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా కూడా ఒకటి ఉంది. వాటన్నింటి కన్నా ముందు నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో ఒక సినిమా ను ధనుష్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. జెట్ స్పీడ్ తో జైలర్ సినిమాను పూర్తి చేసిన నెల్సన్ అదే ఫార్ములాతో ధనుష్ సినిమాని కూడా చేసే అవకాశాలు ఉన్నాయి. నెల్సన్ దిలీప్ ఖాతాలో ఒక లేడీ ఓరియంటెడ్ మూవీ కూడా ఉంది. ఆ సినిమా ను నయనతార తో చేయాలని నెల్సన్ దిలీప్ ప్రయత్నాలు చేస్తున్నాడు. ధనుష్ సినిమా తో పాటు నయనతార సినిమాను దర్శకుడు నెల్సన్ దిలీప్ సమాంతరంగా చేసే అవకాశాలు ఉన్నాయి అనే వార్తలు వస్తున్నాయి. దర్శకుడు నెల్సన్ నుంచి మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# హైపిచ్ లవ్ స్టోరీ హాయ్ నాన్న

**న్యాచురల్ స్టార్ నాని లీడ్ రోల్ లో నూతన హై పిచ్ లవ్ స్టోరీ.. హాయ్ నాన్న స్ట్రెంత్ పై డైరెక్టర్ కామెంట్..! న్యాచురల్ స్టార్ నాని లీడ్ రోల్ లో నూతన దర్శకుడు శౌర్యువ్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా హాయ్ నాన్న. ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా వైర ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ సినిమాగా చేశారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్గా నటించిన ఈ మూవీలో బేబీ కియారా ఖన్నా కీలక పాత్రలో నటించింది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ బడ్జెట్ తో నిర్మించారు. రిలీజైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఆడియన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. సినిమా రిలీజ్ సందర్భంగా డైరెక్టర్ శౌర్యువ్ మీడియాతో ముచ్చటించారు. హాయ్ నాన్న జర్నీ ఎలా మొదలైయింది ? మాది వైజాగ్.**

నాన్న గారు రియల్ ఎస్టేట్ చేస్తుంటారు. అమ్మ గృహిణి. తమ్ముడు, చెల్లి వున్నారు. నాకు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు. ఇంట్లో వాళ్ళు మెడిసిన్ చేయమని చెప్పారు. అయితే సినిమాలపై ఇష్టంతో పరిశ్రమలోకి రావడం జరిగింది. కన్నడ, తెలుగు సినిమా జాగ్వార్, అర్జున్ రెడ్డి రీమేక్ ఆదిత్యవర్మ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేశాను. నాలుగేళ్ల క్రితం కథ రాసుకున్నాను.వైర ఎంటర్టైన్మెంట్స్ ప్రొడ్యూసర్స్ కి చెప్పినవుడు వారికి నచ్చింది. నాని గారికి పరిచయం చేశారు. నాని గారికి చెప్పినవుడు ఆయనకు చాలా నచ్చింది. వెంటనే చేస్తానని చెప్పారు. ఆరునెలల పాటు ప్రీప్రొడక్షన్ వర్క్ జరిగింది. తర్వాత షూటింగ్ మొదలుపెట్టాం. నాని గారు కథ ఒప్పుకున్న తర్వాత కథలో మార్పులు ఏమైనా చేశారా ? నాని గారికి కథ చెప్పిన తర్వాత ఆయన ఎలాంటి మార్పులు చెప్పలేదు. నేను మాత్రం కొన్ని మార్పులు చేసుకున్నాను. ప్రతి సీన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాను. నాని గారు కథ ఓకే చేశారంటే కథలో చాలా బలం వుండాలి. మీ కథలో బలం ఏమిటని భావిస్తున్నారు ? నా ప్రధాన బలం ఎమోషన్. తండ్రి కూతురు మధ్య అనుబంధం, అలానే మృణాల్ పాత్రలో వున్న బాండింగ్, అలాగే ఈ కథ అంతా దేనిపై ఆధారపడి వెళుతుందనేది కోర్ స్ట్రెంత్. ఆ ఎమోషన్ కారణంగా నాని గారు ఈ కథని ఒప్పుకున్నారని భావిస్తున్నాను. నితిన్ తండ్రి ఏమన్నారంటే ట్రైలర్ చూస్తుంటే హాయ్ నాన్నలో సంతోషం సినిమా ఛాయలు కనిపించాయి.. ఏదైనా స్పూర్తి ఉందా ? లేదండీ. సంతోషం కంటే ముందు కుచ్ కుచ్ హోతా హై వుంది. సింగిల్ ఫాదర్ మళ్ళీ ప్రేమలో పడ్డాడని అనగానే ఈ సినిమాలన్నీ గుర్తుకు వచ్చేస్తాయి. అయితే హాయ్ నాన్న మాత్రం కంప్లీట్ డిఫరెంట్ గా వుంటుంది. ఇది ఫిక్షనల్ స్టోరీ. అయితే పూర్తిగా ఫిక్షన్ అని కూడా చెప్పలేం. జీవితంలో, సమాజంలో పరిశీలించిన అంశాలు ఇందులో వుంటాయి. మీ తొలి సినిమాకి ప్రేమకథ రాసుకోవడానికి కారణం ? నిజంగా చెప్పాలంటే డైరెక్షన్ తొందరగా వస్తుందని. యాక్షన్ కథలు కూడా రాశాను. అయితే తొలి చిత్ర దర్శకుడికి ప్రేమకథ అయితే నమ్ముతారు. హాయ్ నాన్న మాములు ప్రేమకథ కన్నా ఎమోషన్స్ హై పిచ్ లో ఉండే కథ. అయితే అందరికీ ప్రేమకథలే వర్క్ అవుట్ అవుతాయని చెప్పలేం. శ్రీకాంత్ ఓదెల 'దసరా'ని కంప్లీట్ కమర్షియల్ సినిమాగా అద్భుతంగా చేశాడు. టీజర్ లో కథని దాచారు.. కానీ ట్రైలర్ దాదావు గా ఓపెన్ చేయడానికి కారణం ? ప్రేక్షకుడు ఏం చూడబోతున్నాడో, ఎలాంటి ఎమోషన్స్ ఉంటాయో ట్రైలర్ చెప్పాలి. ఇక్కడ దాచుకోవడానికి ఏమీ వుండదు. ప్రేక్షకుడు ఏం చూడబోతున్నాడనేది ట్రైలర్ తోనే ప్రిపేర్ చేయాలి. హాయ్ నాన్న అనుకున్న దానికంటే ముందు విడుదలౌతుంది కదా.. మీ వరకూ ఎంత ప్రిపేర్ గా వున్నారు? మీరు నాకు ఇంకో రెండు నెలలు ఇచ్చినా ప్రిపేర్ గా వుండను.(నవ్వుతూ) పెర్ఫెక్షన్ కి బెటర్ మెంట్ కి అంతం లేదు. మొదట 21 అనుకున్నాం. అది ఇప్పుడు 7కి వచ్చేసరికి ఇంకా డబుల్ ఎనర్జీతో వర్క్ చేస్తున్నాం. అయితే రిలీజ్ డేట్ బట్టి ముందు మాకు ఒక ప్లాన్ వుంటుంది. ఆ ప్లాన్ అంతా రిలీజ్ డేట్ కి తగ్గట్టు ప్రీప్రోన్ అవుతుంది. హాయ్ నాన్నతో అందరూ ప్రేమలో పడిపోతారు లేదంటే పేరు మార్చుకుంటా అని మృణాల్ అన్నారు..మీరు ఏం అంటారు. మృణాల్ చాలా స్వీట్. సినిమాపై నమ్మకంతో ఆ మాట చెప్పారు. ఇప్పుడంతా వైలెన్స్, గన్స్, యాక్షన్ ఇలాంటి నేపథ్యంలో ఎక్కువగా సినిమాలు వస్తున్నాయి కదా.. ఇలాంటి నేపద్యంలో 'హాయ్ నాన్న' తీసుకురావడం ఎలా అనిపిస్తుంది? 'హాయ్ నాన్న' లాంటి క్లీన్ ఎంటర్ టైనర్ చేయడానికి కారణం ఇదే. మనం చెప్పాల్సిన బలమైన ఎమోషన్ ఇదే. ఇందులో డబుల్ మీనింగ్ డైలాగులు లేవు, హింసలేదు. ఇది చాలా క్లీన్ ఎమోషనల్ ఫ్యామిలీ మూవీ. న్యూక్లియర్ ఫ్యామిలీ స్టోరీ. ఎమోషనల్ గా మొద్దుబారుతున్న ఈ సమయంలో హాయ్ నాన్న లాంటి సినిమాలు రావాలి. సింగల్ పేరెంట్ ఫాదర్ పట్ల మీ అండర్ స్టాండింగ్ ఏమిటి ? మామూలుగా అయితే సగం భాద్యత మదర్ తీసుకుంటుంది. సింగిల్ పేరెంట్ ఫాదర్ అయితే పిల్లల విషయంలో పూర్తి బాధ్యత ఆయన మీదే వుంటుంది. పిల్లల చుట్టూ వారి జీవితాన్ని డిజైన్ చేసుకోవాలి. ఇందులో నాని గారి పాత్ర కూడా అలానే వుంటుంది. తను ఎక్కడ వున్నా ఎలా వున్న సమయానికి కూతురు దగ్గర వుండాలి. అలా తన జీవితం కూతురు చుట్టూ డిజైన్ చేయబడి వుంటుంది. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ చాయిస్ ఎవరిది ? హేషమ్ ని నాని గారు సజెస్ట్ చేశారు. కథ చెప్పినవుడు చాలా ఎక్సయిట్ అయ్యారు. ఈ చిత్రానికి పాటలతో పాటు చాలా అద్భుతమైన నేపధ్య సంగీతం ఇచ్చారు. ఒకొక్క పాత్ర, ఎమోషన్ కి తగ్గట్టు మ్యూజిక్ చేశారు. సంగీతంతో ఆయన ఓకే కథ చెప్పుకుంటూ వచ్చారు. ఈ సినిమాతో తర్వాత ఆయన మరో మెట్టు ఎదుగుతారు. అలాగే షాను జాన్ వర్గీస్ కూడా లెన్సింగ్ నుంచి ఆయన కథ చెప్పుకుంటూ వచ్చారు. సినిమా చివరికి వెళ్లేసరికి విరాజ్ అనే పాత్ర మీకు తెలియకుండానే చాలా డిఫరెంట్ కనిపిస్తోంది. ఓడియమ్మ పాట విక్రమ్ గారి అబ్బాయితో పాడించాలానే ఆలోచన ఎవరిది ? ధ్రువ్ నా ఫ్రెండ్. తన సంగీతం తెలుసు. పాటలు చక్కగా పాడుతాడు, మంచి గిటార్ ప్లేయర్. ఈ పాటని ధ్రువ్ తో పాడిస్తే బావుంటుందనిపించింది. ఈ ఆలోచన ధ్రువ్ కి కూడా చాలా నచ్చి స్వయంగా పాడారు. మృణాల్ ఠాకూర్ ఛాయిస్ ఎవరిది ? సీతారాం తో వచ్చిన ఫేం తర్వాత ఆమెను తీసుకోవడం జరిగిందా ? మృణాల్ ఠాకూర్ ఛాయిస్ నాదే. పాత్ర రాసినప్పుడే ఆమెను అనుకున్నాను. మృణాల్ నటించిన తుపాన్ సినిమా చూశాను. అందులో ఆమె నటన చాలా నచ్చింది. హాయ్ నాన్న లో హీరోయిన్ పాత్రలో చాలా లేయర్స్ వుంటాయి. ఇందులో ఏడ్చే సన్నివేశాలు చాలా వున్నాయి. అలా ఏడిస్తే కూడా ఎవరు అందంగా కనిపిస్తారని అలోచిస్తున్నప్పుడు నాకు మృణాల్ ఠాకూర్ కనిపించింది. నాని గారు ఏమైనా సలహాలు సూచనలు ఇచ్చారా ? నాని గారి ఇన్ వుట్స్ చాలా వున్నాయి. ఆయన






చాలా విలువైన సజెషన్స్ ఇచ్చారు. ఓపెన్ గా మాట్లాడుకునే సినిమాకి ఏది మంచిదో చూసుకొని అన్ని జాగ్రత్తలు తీసుకొని చేశాం. పాన్ ఇండియా అంటే ఎక్కువ యాక్షన్ సినిమాలే వుంటాయి. ఒక ఎమోషనల్ లవ్ స్టోరీని పాన్ ఇండియా స్థాయిలో చేయాలని అనిపించడానికి కారణం? కథ అనేది యూనివర్సల్. అందరూ కథ వింటే బావుంటుందనిపిస్తుంది. పక్క భాషల వారు కూడా మన కథ వినాలనే ఉద్దేశంతో చేశాం. అన్నీ భాషల ప్రేక్షకులకు నచ్చే సినిమా ఇది. బేబీ కియారా గురించి ? తను సూపర్ ట్యాలెంటెడ్. చిన్నపిల్లలతో నటింపజేయడం కొంచెం కష్టమైనపనే. ఐతే తను నాకు సర్ప్రైజ్ ఇచ్చింది. సీన్ గురించి చెప్పి డైలాగు పేపర్ ఇవ్వగానే ఎలాంటి తడబాటు లేకుండా ఎమోషన్ ని అర్ధం చేసుకొని నటించేది. ఇప్పటికీ నిద్రలో లేపి అడిగిన తన డైలాగులన్నీ అనర్గళంగా చెప్పేస్తుంది. తనతోయాక్ట్ చేయించడానికి నేను పెద్దగా కష్టపడలేదు. శ్రుతిహాసన్‌గారి స్క్రీన్ స్పేస్ ఎలా వుంటుంది ? సర్ ప్రైజ్ పాత్రలు ఉంటాయా ? ఇందులో శ్రుతి హాసన్ గారికి పాత్రకు ఉండాల్సిన ప్రాధాన్యత వుంది. ఇప్పటివరకైతే ఆ పాత్ర గురించి ఇంత మాత్రమే చెప్పాలి. ఒకటిరెండు సర్ప్రైజ్ పాత్రలు వుంటాయి. హాయ్ నాన్న షూటింగ్ ఎక్కడెక్కడ జరిగింది ? ఎన్ని రోజులు జరిగింది ? హైదరాబాద్, గోవా, ముంబై, కునూర్ లో షూటింగ్ చేశాం. 97 రోజులు షూట్ చేశాం. నిర్మాతల సపోర్ట్ ఎలా వుంది ? వైరా ఎంటర్‌టైన్మెంట్స్ తో జర్నీ గురించి ? నిర్మాతలు చాలా గొప్పగా సపోర్ట్ చేశారు. మోహన్ గారు , విజయేందర్ గారు లాంటి నిర్మాతలు దొరకడం చాలా ఆనందంగా వుంది. వైర ఎంటర్‌టైన్మెంట్స్‌తో జర్నీ చాలా మెమరబుల్. విజయేందర్ రెడ్డి గారు నాకో బ్రదర్ లాంటి వారు.వైర ఎంటర్‌టైన్మెంట్స్ మై హోం. హాయ్ నాన్న మీకు సవాల్ గా అనిపించిన విషయం ఏమిటి ? మెమరబుల్ మూమెంట్స్ గురించి ? 'హాయ్ నాన్న'లాంటి కథ చేయడమే ఒక సవాల్. చాలా సున్నితమైన కథ. దానిని మాటలతో, సన్నివేశాలతో ఎమోషన్స్ తో నిలబెట్టాలి. థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలి. ఇలాంటి కథను రాయడం ఒక సవాల్. ఇక చాలా మెమరబుల్ మూమెంట్స్ వున్నాయి. నాని గారు, మృణాల్, బేబీ కియరా తో ప్రతి సన్నివేశానికి ముందు ప్రిపేర్ అయ్యే విధానం చాలా మెమరబుల్ అనిపించింది. దర్శకుడు కావడానికి మీకు స్పూర్తి ఎవరు ? రాజమౌళి గారు. ఆయన సినిమాలు చూస్తూ చాలా స్పూర్తి పొందాను. ప్రతి ఔత్సహిక దర్శకుడికి ఆయన రోల్ మోడల్. భవిష్యత్ ఎలాంటి కథలు చేయాలనుకుంటున్నారు? మీ బలం ఏమిటి ? కొన్ని కథలు వున్నాయి. ఈ సినిమా విడుదలైన తర్వాత కొంత సమయం తీసుకొని ఆలోచిస్తాను. నా బలం ఎమోషన్. కమర్షియల్ సినిమాల్లో కూడా ఎమోషనే కీలకం.

# బ్రేకప్ పై హీరో హ్యాపీ

ఈ ఎపిసోడ్ లో బ్రేకప్ అయిన హీరో రణబీర్ కపూర్. ఎవరితో అంటే దీపిక పదుకొనేతో అని ఊహాగానాలు సాగిస్తున్నారు బ్రేకప్పై హీరో హ్యాపీ.. దీపికతోనేనా? ప్రముఖ హీరో తన మాజీ నుంచి విడిపోయినందుకు సంతోషం వ్యక్తం చేసాడు. ఫలానా స్టార్ హీరోయిన్ నుంచి విడిపోయినందుకేనా? అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇంతకీ ఈ సన్ని వేశం ఎవరి నడుమ? అంటే వివరాల్లోకి వెళ్లాలి. ఈ ఎపిసోడ్ లో బ్రేకప్ అయిన హీరో రణబీర్ కపూర్. ఎవరితో అంటే దీపిక పదుకొనేతో అని ఊహాగానాలు సాగిస్తున్నారు. ఇంతలోనే రణబీర్ కపూర్ పాత వీడియో ఇంటర్నెట్లో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో అతడు తాను విడిపోవడం గురించి.., మరెన్నో సంతోషకరమైన విషయాల గురించి పేర్కొన్నాడు. అతడి నిష్కపటమైన ఒప్పుకోలును మెచ్చుకోకుండా ఉండలేరు. రణబీర్ కపూర్ పాత వీడియో రకరకాల కారణాలతో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. టెన్షన్ ఒకప్పుడు రణబీర్ కపూర్ వ్యక్తిగత జీవితం అతడి వృాఎత్తిగత జీవితంతో పోలిస్తే ఎక్కువగా హెడ్ లైన్స్‌లో నిలిచింది. టౌన్లోని పాపులర్ కథానాయిక లతో ఎఫైర్లు, బ్రేకప్ ల కారణంగా యానిమల్ స్టార్ కాసనోవాగా పాపులర య్యాడు. రణబీర్ కపూర్ ... కరణ్ జోహార్ 'కాఫీ విత్ కరణ్' షోలో ఆనందంగా కనిపించాడు. మునుపె న్నడూ లేని విధంగా నిజా యితీగా మాట్లా డాడు. రణబీర్ నటించిన తాజా చిత్రం యానిమల్ బాక్సాఫీస్ వద్ద వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కంటెంట్ పరంగా అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కరణ్ జోహార్ కాఫీ విత్ కరణ్ షోలో రణబీర్ కపూర్ తన జీవితం గురించి నిష్కపటంగా దాపరికం లేకుండా మాట్లాడాడు. అతడు తనను తాను నిషేధించుకు న్నాడు. రణబీర్ రాపిడ్ ఫైర్ ఇంటర్నెట్లో వైరల్ అవుతోంది. తనను హోస్ట్ కరణ్ కొన్ని వివాదాస్పద ప్రశ్నలు అడిగాడు. వాటికి అతడు సంతో షంగా సమాధానమిచ్చాడు. కథానాయికతో బ్రేకప్ గురించి రణబీర్ని ప్రశ్నించగా దాని గురించి వివరాలు చెప్పాడు. అయితే ఆ సమయంలో అతడు కత్రినా కైఫ్తో డేటింగ్ చేస్తున్నందున దీపికా పదుకొణె గురించి మాట్లాడుతున్నాడని నెటిజనులు భావిస్తు న్నారు. హీరోయిన్లతో ఆన్‌స్క్రీన్ ముద్దులు పెట్టుకోకపోవడంపై స్పందించమని రణబీర్ కపూర్ని అడిగారు. దానికి అతడు స్క్రీన్ కోసం వారిని ముద్దుపెట్టు కుంటానని చెప్పా డు. నిజానికి కపూర్ బోయ్ ఆ సమయంలో కాసనోవా ఇమేజ్లో జీవించే వాడు. అతడు కండోమ్ను ఉపయోగించ డాన్ని కూడా ఆమోదించాడు. దానిని ఎలా ఉపయో గించాలో ఎలా దుర్వినియోగం చేయకూడదో కూడా తెలిపాడు.



# ఆర్బాజ్‌తో బ్రేకప్‌ని అధికారికం చేసిన ఆండ్రియాని



మలైకా అరోరా-అర్బాజ్‌ఖాన్ విడాకుల తర్వాత ఇద్దరూ కొత్త భాగస్వాములతో సహ వాసాన్ని కను గొన్నారు. ఇద్దరూ 1998లో వివాహం చేసుకున్నారు. 2017లో అధికారికంగా విడాకులు తీసుకున్నారు. మాజీ దంపతులకు అర్హాన్ అనే కుమారుడు ఉన్నాడు. అయితే ఆర్భాజ్ విడాకుల తర్వాత విదేశీ భామ జార్జియాతో సహజీవనంలో ఉన్నాడు. కానీ ఇప్పుడు ఈ బంధానికి ముగింపు సమయం వచ్చింది. అర్బాజ్ ఖాన్ - జార్జియా ఆండ్రియాని తమ సంబంధాన్ని ముగించుకున్నారని కొంతకాలంగా పుకార్లు వచ్చాయి. ఆ కథనాలు నిజమేనని ఇప్పుడు అధికారికంగా తేలింది. పాపులర్ పింక్విల్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, జార్జియా ఆండ్రియాని ఈ వార్తలను ధృవీకరించారు. జార్జియా అతడి (ఆర్భాజ్) పట్ల తనకు ఎప్పుడూ ఫీలింగ్స్ ఉంటాయని చెప్పింది. అర్బాజ్ ఖాన్ తాను మంచి స్నేహితులమని చెబు తున్న ఒక వీడియో ఒకటి విడుదలైంది. మలైకా అరోరా - అర్బాజ్ ఖాన్ల సమీకరణం తమ సంబంధాన్ని ప్రభావితం చేయలేదని, ఆమె కారణంగా విడిపోలేదని జార్జియా ఆండ్రియాని చెప్పారు. అంతా కూల్గా ఉందని కూడా జార్జియా చెప్పింది. అర్బాజ్ ఖాన్ గర్ల్ఫ్రెండ్ అని తనని సంబోధించడం అవమానకరమని ఆండ్రియాని అన్నారు. "ఒకరి స్నేహితురాలు అని పిలవడం నాకు కచ్చి తంగా చాలా అవమానకరంగా అనిపిస్తుంది. మేము చాలా భిన్నంగా ఉన్నందున అనుబంధం ఎప్పటికీ కొనసాగదని మా ఇద్దరికీ తెలుసు" అని అన్నారు. జార్జియా ఆండ్రియానీ - అర్బాజ్ ఖాన్ 2022లో విడిపోయారని పుకార్లు వచ్చాయి. అయితే ఇద్దరూ మౌనంగా ఉన్నారు. ఏప్రిల్ 2023లో మొహాలీలో జరిగిన మ్యాచ్లో ప్రీతి జింటాతో ఇద్దరూ కలిసి కనిపించారు. కానీ ఇప్పుడు అధికారికంగా ఆండ్రియానీ దీనిని ధృఎవీకరించారు. హైదరాబాద్- ముంబైలో సలార్ భారీ ఈవెంట్లు? ఊహాగానాలపై మలైకా అరోరా ఏం చెప్పింది? 'మూవింగ్ ఇన్ విత్ మలైకా' ఎపిసోడ్లో తన ఇటాలియన్ స్నేహితురాలు జార్జియా ఆండ్రియాని నుంచి విడిపోవడం గురించి అర్బాజ్ ఖాన్ను అడిగారా? అని మలైకాను ప్రశ్నించగ... గాసిప్ల గురించి తనకు కచ్చితంగా తెలియదని, ప్రైవేట్ విషయాల్లోకి వెళ్లడం ఇష్టం లేదని మలైకా చెప్పింది. తన కొడుకును కూడా అలాంటి ప్రశ్నలు అడగనని చెప్పింది. మలైకా అరోరా మాట్లాడుతూ- "కొంతమంది మాజీ జంటలు మాజీ భాగస్వాముల ప్రేమ వ్యవహారాలపై ఆసక్తిని కలిగి ఉంటారు. అయితే ఆమె హద్దులు దాటలేదు" అని అన్నారు. మలైకా అరోరా -అర్జున్ కపూర్ నాలుగేళ్లుగా హ్యాపీ రిలేషన్షిప్లో ఉన్నారు.

# రోలెక్స్.. అంత లేదు రణబీర్?


ఎందుకంటే ఈ సినిమాకు ఎంత పాజిటివ్ టాక్ వస్తుందో అదే తరహాలో మరొకవైపు నుంచి డివైడ్ టాక్ కూడా వస్తోంది? యానిమాల్ సినిమా అంచనాలకు తగ్గట్టుగానే ఓ వర్గం ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వాతావరణం చూస్తేనే అర్థమవుతుంది. అంతేకాకుండా ఈ సినిమా మొదటి రోజే వంద కోట్లకు పైగా కలెక్షన్స్ అందుకోవడంతో మరింత బజ్ క్రియేట్ అయింది. ఇక రెండో రోజు నుంచి కలెక్షన్లు ఏవిధంగా ఉంటాయి అనేది ఇప్పుడు అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తుంది. ఎందుకంటే ఈ సినిమాకు ఎంత పాజిటివ్ టాక్ వస్తుందో అదే తరహాలో మరొకవైపు నుంచి డివైడ్ టాక్ కూడా వస్తోంది. అతిగా క్రూరత్వం చూపిస్తూ కొన్ని సన్నివేశాల్లో చిరాకు తెప్పించాయి అనే విధంగా కూడా కామెంట్స్ అయితే వస్తున్నాయి. ఇక ఏది ఏమైనప్పటికీ రణబీర్ మాత్రం ఈ సినిమాలో అద్భుతంగా నటించాడు అనే గుర్తింపును అయితే అందుకుంటూ ఉన్నాడు. కేవలం హిందీలోనే కాకుండా మిగతా భాషల్లో కూడా ఈ సినిమాకు మంచి క్రేజ్ అయితే ఏర్పడుతోంది. అయితే సినిమా చివరలో టైటిల్ క్రెడిట్స్ టైమ్ లో ఊహించిన విధంగా రణబీర్ మరొక పాత్రలో దర్శనం ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అయితే ఇది సీక్వెల్ గా ఉండబోతుంది అనే దర్శకుడు చెప్పకనే చెప్పేసాడు. అంతేకాకుండా యానిమల్ పార్క్ అంటూ టైటిల్ కూడా ముందుగానే తెలియజేశారు. అంతా బాగానే ఉంది కానీ అలా చివరలో ఇద్దరు వ్యక్తులను కత్తులతో దాడి చేసి చంపుతూ ఉంటే రోలెక్స్ అని థియేటర్లో కొన్నిచోట్ల అరుపులు కూడా వినిపించాయి. ఆ విషయమే ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా ట్రెండ్ అవుతుంది.



కొందరు రణబీర్ సెకండ్ రోల్ రోలెక్స్ రేంజ్ లో ఉంది అన్నట్లుగా కూడా అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నితిన్ తండ్రి ఏమన్నారంటే కానీ విక్రమ్ సినిమాలో సూర్య రోలెక్స్ పాత్రలో అతిగా వెళ్లకుండా ఇచ్చిన పర్ఫామెన్స్ అయితే చాలా బాగా ఆకట్టుకుంది. ఇక్కడ యానిమల్ సినిమాలో మాత్రం రణబీర్ కపూర్ లిమిట్స్ లేకుండా కత్తులతో ఊచకోత కోసే విధానం కాస్త అతిగా కూడా అనిపిస్తూ ఉంటుంది అనే కామెంట్స్ కూడా వచ్చాయి. ఒక విధంగా రోలెక్స్ తో పోల్చడం అనేది అంతగా కరెక్ట్ కాదేమో. నిజానికి రణబీర్ కపూర్ తన పర్ఫామెన్స్ పరంగా అయితే చాలా న్యాయం చేశాడు. ఇక ఇద్దరిలో ఎవరు బెస్ట్ అంటే మాత్రం ఎక్కువగా రోలెక్స్ కి ఓట్లు పడుతున్నాయి మరి రాబోయే భవిష్యత్తులో రోలెక్స్ వర్సెస్ యానిమాల్ పార్క్ క్యారెక్టర్స్ ఎంతవరకు క్రేజ్ పెంచుకుంటాయో చూడాలి.















అథర్వ

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



యుక్తితరేజ్